

# మహారాజయోగం

కుమార్రాజాకు నిద్ర రావడం లేదు.

ఎక్కడో వాచీ టిక్కు టిక్కు మంటోంది. రాజా చేతినున్న వాచీ కూడా కాలాన్నే కొలుస్తోంది. చేతులు గుండెల మీద వేసుకొన్నాడు. గుండెలూ వాచీలానే పని చేస్తోన్నయ్.

అటు ఓ తిరిగి కిటికీగుండా వీధివైపు చూసేడు. వీధిలో చిక్కని చీకటి. ఆ చీకటిని చీల్చుకొంటూనే టీ బస్సు దూసుకు వెళ్ళిపోయింది చక్రాలరొద బల్లులని శాల్రోడు మీద ముద్రించుకొంటూ జారిగిపోయింది. ఎక్కడో కుక్కలరుస్తోన్నయ్. వర్షం వాలో గబ్బిలం రెక్కలు కొట్టుకొంటోంది. పక్కనే ఉన్న సముద్రం హోరున విర్రవీగుతోంది. పిచ్చివాళ్ళ ఆస్పత్రినుంచి కేకలూ, మూలుగులూ అస్పష్టంగా వినిపిస్తోన్నయ్.

రాజా చెయ్యి టేబిల్ లైటుమీద పడి లైటు వెలిగింది. తద్వారా వన్నెని వెల్తురు చెట్లమీదుగా ప్రసరించింది.

ఇంటిముందు పచ్చగన్నేరు చెట్లు, గులాబీలు, మల్లెదుబ్బులు, నిత్యమల్లె, గోవర్ధనం, చేర్లేడు మొక్కలు కలగా పులగంగా అల్లుకున్నాయి. ఇరుప్రక్కలా రెండు బూరుగు చెట్లు ఏపుగా ఎదిగి గొడుగులు పట్టేయి. జీబురు జీబురుగా కంటి కానినంత మేర ఎన్నో చెట్లు, అంధకారంలో భూతాల్లా విరబోసుకొన్నాయ్.

"ఇంటి ముందు ఏమిటీ అడవి!" అనుకున్నాడు.

ఇల్లు మూడు గదుల డాబా - వెనుకవక్క భాగం చుట్టూరా ప్రహారీగోడ. మెస్సు కోసం వేరే సదుపాయం ఉంది, బాత్ రూమూ, కొళాయి, కరెంటూ ఉన్నాయాయి. అద్దె ఎక్కువైనా ఇన్ని సదుపాయాలతో లాడ్జి దొరకడం కష్టం.

మెస్సులో కావలసినవన్నీ స్వతం|



పూసపాటి కృష్ణంరాజు

వండించుకొని కమ్మగా తింటున్నారు. పిచ్చి వాళ్ళ ఆసుపత్రి పక్కనే ఉన్నా, యూనివర్సిటీకి దగ్గరలో ఉందనేగా, ఎంత అడవైనా అక్కడే ఉండడానికంతా ఇష్టపడ్డది.

కొండారెడ్డి, వెంకటపతి ఉత్తరంవైపు గదిలోనూ, విశ్వనాథశాస్త్రి, వెంకటప్పయ్య మధ్య గదిలోనూ, మల్లిఖార్జునరావు, కుమారరాజా ఈ దక్షిణం గదిలోనూ మంచాలు వేసుకొన్నారు. మధ్యనున్న తలుపులు తెరచి అన్ని గదులూ కలసే వాడుకుంటూరు. అసలు వాళ్ళ హృదయాలకు తలుపులే లేవు. చిన్న చిన్న విషయాలమీద తర్కించసాగి పోటాడుతున్నా మరుక్షణంలో కలుపుగూరా కలిసి కిలకిలా నవ్వుకుంటూ ఉల్లాసంగా గడుపుతారు.

వెంకటపతి రూములో రేడియో వుంది. అంతా ఉదయాన్నే మెస్సులో టిఫిను చేసి కూర్చుంటారు. కొండారెడ్డి రేడియో ట్యూన్ చేసి హాలీవుడ్ జేస్సు మొదలు పెడతాడు. ఫిలాసఫర్ వెంకటప్పయ్య సాగోయాన్ని వల్లిస్తోంటాడు. జియాలజిష్టు మల్లిఖార్జునరావు ఎప్పుడూ రేడియోతో లయ కలుపుతూ 'హమ్మింగు'లో వుంటాడు. వెంకటపతి కాక్టయిల్ మేగజేను మధ్యనున్న బొమ్మను తదేక దీక్షతో చూస్తోంటాడు. పరీక్షలు ముంచుకొస్తున్నాయన్నా కూడా ఎవళ్ళకీ పట్టినట్టులేదు. యీ రాత్రి అంతా వ్రతంపట్టినట్టు పుస్తకాలో మునిగిపోయేరు. అలికిడి లేదు, ఆవర్సు చదువుతోన్న తనకు పుస్తకం తెరుస్తే నిద్దరొస్తోంది. పక్కను పెట్టి పడుకుందామంటే నిద్ర రాదు, కళ్ళు మూతలు పడవు, తెరలు తెరలుగా ఆలోచనలు, ఏదీ ఒక విధంగా సాగదు. ఒకదానికీ ఒక రూపం ఏర్పడదు. రాజకీయాలు, కుతంత్రాలు, స్వార్థం, రాజకీయవాదులు, తెలుపు, నలుపు పిల్లులు, ఎలుకలు, ఏవిటే

...లో ఒకదానితో ఒకటి సరిపోని వింత ఆలోచనలు కలిగించి బుఱ్ఱను పాడుచేస్తాయ్. ఇంకా కొంతసేపు చదువుతేనేగాని నిద్ర రాదు, చదవాలి.

దాహం వేస్తోంది.

దాహం వేస్తోందని అనుకున్నాడు.

నాగులు జ్ఞాపకం వచ్చేడు.

"ఏడీ వీడు? నాగులు!"

ఎక్కడ పడుకున్నాడో? గుంట వెధవ!

అన్నిటికీ ఒకటే నవ్వు, "హీ హీ హీ" లోనా చూస్తున్నాగా!

"నాగులూ సిగరెట్లు తెచ్చావా?" అని వెంకటపతి అడుగుతాడు.

నాగులు సిగరెట్లు తెచ్చి టేబులుమీద పెడతాడు.

"నాగులూ 'మున్సిపల్ కౌన్సిలరుని' తీసుకొచ్చావా?" నాగులికేం అర్థంకాదు.

"గోల్డుఫేక్ కదండి తెమ్మన్నారూ! హీ, హీ హీ - హీ హీ హీ" అంటాడు.

"నాగులూ పులిసోట్లో బుఱ్ఱ పెడతావా!" అడుగుతాడు వెంకటప్పయ్య సారాయాకని కొంచెం ఆగమని.

"పులి - హీ హీ హీ - పులి - హీ-" నవ్వుతాడు నాగులు.

"నాగులూ కాఫీ వుందేమో చూడుమా" పురమాయిస్తాడు వెంకటపతి.

నాగులు సత్తిరాజు నడిగి కాఫీ తీసికొచ్చి యిస్తాడు.

"నోట్సు పాలిష్ కొట్టేవా?" ప్రశ్నిస్తాడు శాస్త్రి.

"టయిం పెట్టుకోదండీ యిదిగో సిటీకలో కొట్టేనూ" అని బ్రష్-పాలిష్ తెచ్చుకొని తోస్తుంటాడు.

శాస్త్రి బూట్లు నాగులు చేతిలో పాలిష్ పుచ్చుకొంటాయి—

"నీముఖం అందులో మెరుస్తో కనిపించాలి"

"ఎందులో?"

"బూటులో."

"హీహీహీ." ఇదీ వరుస.

ఇల్లు తీసుకొన్న వారంరోజుల్లో — నాగు ఎక్కడను చేరేడు. నిక్కరూ, షర్టూ తప్ప వేరే అంగీ ఏమీ లేదు. వీధివరండాలో ముడుచుక్కూర్చున్నాడు. రాజా జేబులోనుంచి అణాకాసుతీసి నాగులుమీదకు విసిరి, తిరిగి చూడకుండానే యూనివర్సిటీకి వెళ్ళిపోయేడు.

క్లాసులన్నీ తీర్చుకొని పొద్దు తిరిగినతరవాత ఇంటికి చేరుకొంటూ నాగుల్ని అక్కడను చూసి ఆశ్చర్యపోయేడు. ఉదయంనుంచి సాయంత్రం-దాకా ఎక్కడ కూర్చున్నా

# మహారాజ యోగం

దక్కడే! కదలినట్టుగూడా లేదు. అణా కాసు ముట్టుకోలేదు. పక్కనే వుంది. మిడుతూ మిడుతూ చూడ్డం తప్ప ఉలుకూ పలుకూ లేదు— మాటామంతీ వచ్చునా? కదిపి చూడాలి.

"మెస్సులోపని చేస్తావా?" అని అడిగేడు. నాగులు కదిలేడు. రాజావైపు అభిమానంతో చూసి "హీహీహీ" అన్నాడు. రాజా అర్థం చేసుకొన్నాడు. నాగుల్ని మెస్సు దగ్గరకు తీసుకువెళ్ళి సత్తిరాజుతో చెప్పి తిండి పెట్టించేడు. నాగులు కడుపునిండా తిని, నీళ్ళుతాగి, తేరుకొని గిన్నె పువ్వులా కడిగి, తీసుకువెళ్ళి మెస్సులో పెట్టేడు. రాజా అనురాగానికి మురిసిపోయేడు.

రాజా నాగుల్ని మెస్సు 'బోయ్'గా పెడుతోన్నానని అందరితోనూ చెప్పేడు. మిత్రబృందం యావత్తూ 'ఎస్' అని ఒప్పుకొన్నారు. ఆరోజునుంచీ నాగులు 'మెస్సు బోయ్'.

నాగులుకి పన్నెండేళ్ళకంటే ఎక్కువ వుండవు. కొద్దిగా చదువుకూడా వచ్చు. సత్తిరాజు మెస్సుపద్దులన్నీ వాడిచేతనే రాయిస్తున్నాడు, దిక్కూ మొక్కూ వున్నట్టులేదు. మెస్సునే నమ్ముకొన్నాడు. వచ్చిననాలుగైదురోజుల్లో నలుగురినోట్లోనూ నాలుకై పోయేడు.

రాజాకి దాహం వేస్తోంది. నోరెండి పోతోంది. మెల్లగా లేచి టేబులుమీదున్న ఫ్లాస్కు తెరచేడు. ఫ్లాస్కు ఒట్టినే వుంది.

"నాగులు పాలు పొయ్యలేదు. వెధవ! పడుకొన్నాడు. నిద్దర ముద్దువెధవ! బద్ధకం లావయిపోతోంది" అనుకొన్నాడు.

"నాగులూ! నాగులూ!" నాగులు పలకలేదు. నాగుల్ని లేపడం దేనికని తానే మెస్సువైపు వెళ్ళేడు.

"మెస్సు తాళం వేసుంది. తాళం నాగులు దగ్గరే వుంటుంది, వీధివరండాలో పడుకొన్నాడు. లేపాలి. తప్పదు" అనుకొని, వీధిలోకొచ్చేడు. గుమ్మందాటి వీధిలో అడుగుపెడుతూ గోడనున్న 'స్విచ్' వేసేడు. ఆ వెలుతురులో వీధి అరుగుమీద దృశ్యం కంటబడింది!

భయంతోనూ విస్మయంతోనూ వణుకు పుట్టుకొచ్చింది! దాహంతోవున్న గొంతు ఎండిపోయి మాటరాదు! కరచరణాలు కట్టడిపోయి ఒక్క క్షణం కదలలేకపోయేడు.

ఏమిటి!

పాము! నాగుపాము! నాగులుమీద పడగ విప్పుకొని ఆడుతూ విద్యుత్ కాంతిలో తళతళా మెరుస్తోంది.

రాజా తన్నుతాను విదల్చుకొని "పాం! పాం!" అని గావుకేకపెట్టి ఒక్క అంగలో వెళ్ళి మంచం ఎక్కి కూలబడ్డాడు.

అంతా "ఎక్కడ! ఎక్కడ? ఏమిటది?" అని చదువుతోన్న పుస్తకాలను విసిరి రాజా దగ్గర కొచ్చిపడ్డారు.

రాజా ఎండిన నాలుకను తడిచేసుకొని శరీరాన్ని నిలదొక్కుకొంటూ మాటలు పెగిలిరాక, చేతులతో అభినయంచేసి, వరండాలో పడుకొన్న నాగులుమీద పాము పడగ విప్పిందని చెప్పేడు.

అంతా వరండామీదకొచ్చి చూసేరు. వీళ్ళ అరుపులను వినిగట్టి పాము మెల్లగా అరుగు దిగిపోతో కనిపించింది. నాగులుమాత్రం కదలేదు. ముడుచుక్కొని పడుకొన్నాడు. దగ్గరకు వెళ్ళి తట్టిలేపేరు. లేవలేదు. గుండె

డాక్టర్ రోగిని పరీక్షించి "రోజుకు ఎన్ని సిగరెట్లు కాలుస్తావ్" అని అడిగాడు.

రోగి "పదిహేను" అని సమాధానం చెప్పాడు.

"ఇలాఅయితే నీజబ్బు నయం కాదు. సిగరెట్లుకాల్చడం మానేయాలి. అంతగా కాల్చాలని ఉంటే భోజనం చేసినతరువాత ఒకటికాల్చు" అన్నాడు డాక్టర్.

ఆరునెలలు అయినతరువాత ఆరోగిని తిరిగి పరీక్షించి "నా సలహా పాటించావా" అని అడిగాడు డాక్టరు.

తు.చ తప్పకుండా పాటించానన్నాడు రోగి.

"అందుకే నీ గుండెజబ్బు పూర్తిగానయమైంది చూశావా, మరి ఎంత సులభమైన ఉపాయంతో నీ రోగం కుదిర్చానో" అన్నాడు డాక్టర్.

రోగి — సులభమని మీరంటున్నారుగాని, నా ప్రాణం తీసిందనుకో. ప్రతిరోజూ పదిహేనుసార్లు భోజనం చేయలేక చచ్చాను.

—"గిరీశం"

మీద చేతులు వేసేరు. ఎత్తి కూర్చోపెట్టేరు. ఒక్క కుదుపు కుదపగా, బద్ధకంగా కళ్లు విప్పేడు. అంతా లీలగా అగమ్యగోచరంగా వుంది.

"పాముర! పాం!" అన్నాడు వెంకటప్పయ్య గట్టిగా అరుస్తో.

నాగులు త్రుళ్లిపడి లేచికూర్చొన్నాడు.

"ఏదీ పామేదీ!" కళ్లు నులుపుకొంటూ అడిగేడు.

పాము కరవలేదని నిర్ధారణ అయింది. కొండారెడ్డి మట్టిబెడ్డలు తీసి మల్లె పొదల వైపు విసిరేడు. పొదలో 'సడసడ' లాడింది.

"అదిగో పాం!" అని అంతా గొల్లుమన్నారు.

"రాళ్లువిసరకు. పగపడుతుంది. పాము పగంటే ఏమిటి? పరీక్షిత్తు కథ చదవలేదూ! ఒంటిస్తంభం మేడెక్కినా వదల్దు" అన్నాడు శాస్త్రి.

"పగపట్టినా పడుతుంది. యిక్కడెందుకూ పదండి అంతా లోనకుపోయి తలుపులు వేసేద్దాం" అని మల్లిఖార్జునరావు లోనకు దారి తీసేడు. నాగులుతో సహా అంతా అతన్ని అనుసరించేరు.

కొండారెడ్డి కిటికీతలుపులన్నీ గడియలు పెట్టి కన్నాల్లో గుడ్డలు కుక్కేడు. రాజా రెండు చెంబుల మంచినీళ్లు గొంతుకలో పోసుకొని గడగడ తాగేడు.

"నాగులుమీద నాగుపాము పడగ పట్టింది. నాగులు చక్రవర్తి అవుతాడు" అన్నాడు వెంకటప్పయ్య.

"కోటికి పడగ తిందంటారు. అంటే కోటీశ్వరుడు గావాలి" అన్నాడు శాస్త్రి.

"నాగులికేదో గొప్ప భవిష్యత్తు వుంది" అన్నాడు మల్లిఖార్జునరావు.

"నాగులు తప్పకుండా గొప్ప హీరో అవుతాడు" అన్నాడు వెంకటపతి.

నాగులుమాత్రం "హి హి హీ" అనుకున్నాడు.

నాగుపాము పడగపట్టిందంటే నాగులుకి మహారాజయోగం వుండితీరాలని రాజాకు తోచింది.

"నాగులికి మహారాజయోగం" అన్నాడు రాజా గట్టిగా అందరకూ వినిపించేలా.

అప్పటికే నాగులు గొప్పవాడైనట్టు, స్వర్గసౌఖ్యా లనుభవిస్తోన్నట్టు, వూహించుకొని తెల్లవార్లూ - యిక పడుకోకుండా గొప్ప గొప్ప ధనవంతులను, అదృష్టవంతులనుగురించి కథలు చెప్పుకొంటూ గడిపేరు.

తెల్లవారి, సత్తిరాజో స్టె వాడికి నాగులు మీద నాగసర్పం పట్టిన వైనంచెప్పేరు. అందరివదనుండీ, యీ వింత వింటో, మురిసిపోతూ, కాఫీలు, ఫలహారాలూచేసి అందించేరు. నలుగురూ నవ్వుకొంటూ ఆరగించేరు.

రేడియో హై వాల్యూమ్‌లో 'జాజ్' సంగీతం సుమ్మరించేస్తోంది. అంతా చుట్టూ చేరి మొన్న మూకవుమ్మడిగా చూసివచ్చిన ఆంగ్లచిత్రంలో హీరోయిన్‌గురించి పోట్లాట పెంచుకొంటున్నారు. మెస్సులో వేపుడు వాసనొస్తోంది. మెస్సుదగ్గర అరడజను కాకులు చేరి నిన్నటిశేషం కోసం పోట్లాడుకొంటున్నాయి.

తొగరచెట్టుమీద ఉడతలజంట సరసం సాగిస్తోంది.

గోడచెంత నీరెండకు పిచ్చికలు వ్యాత్తి గుంటలు చేస్తోన్నాయి. మరి కొన్ని పిచ్చుకలు డాబా కమ్ముల పక్కయీకలతో గూళ్లు కట్టుకొంటూ 'కిచకిచ' మని తెంపులేకుండా అరుస్తోన్నయ్. ఆవరణలో కోళ్ళు రణగొణ ధ్వని స్థిమితం లేకుండా చేస్తున్నయ్.

"స్టూడెంట్సు! యీ కోళ్లెందుకు!" అడి అన్నాడు వెంకటప్పయ్య.

"ఏమిట్రా యీ కోళ్లూ నువ్వూను? చదువు సాగాలా అక్కర్లేదా?" అని ఒకరోజు కోళ్ళను పట్టుకొని రిక్షా దిగిన రాజాతో.

వెంకటపతి రాజాని మెచ్చుకొని, మెస్సులో కోళ్లుండాలన్నాడు.

శాస్త్రి మట్టుకు మనస్సులో ముక్కున వేలుంచుకొని కోళ్ళను ముచ్చటగాచూసేడు.

"ఏమిటి వీటి పేరు?"

"బ్లాక్ మినార్క్స."

రెండు పెట్టలూ, ఒక పుంజూ. బొద్దుగా ఎదిగి నల్లని కొరువలుపుతో నిగనిగలాడుతోన్నయ్. తమ్మెలు తెల్లగా మంచుదిమ్మల్లా ఉన్నాయి. కట్లు విప్పగానే కాళ్ళ గుంట్లు విదుల్చుకొని ఎత్తెత్తి అడుగులు వేసుకొంటూ తిరగటం మొదలుపెట్టేయి. రాజా వాటి నెంతో శ్రద్ధతో పెంచుతోన్నాడు.

నాగులుకి వాటిని మేపటం అంటే ఇష్టమే! మెస్సుకోసం కొన్న కోళ్ళకు కాకుండా వాటికి వేరే మేత పెడుతూ ఆదుకొంటున్నాడు.

మెస్సుకోసం కొన్న కోళ్ళను ఎప్పటికప్పుడు చంపి సత్తిరాజు మసాలా తగిలిస్తోన్నాడు. నాగులుకి కోళ్ళను చంపడంఅంటే సరిపడదు. సరదా చెయ్యడం అంటే సరదా.

నిన్నటిదినం నల్లపెట్ట మొట్టమొదటిసారిగా గుడ్డు పెట్టిందని నాగులు తీసుకొచ్చి రాజా కిచ్చేడు. రాజా సంతోషంతో ఎగిరి గంతులు వేసేడు.

కోడిగుడ్డుమీద 'డెమొక్రసీ' అని పెద్ద అక్షరాల్లో రాసి లేబీ వేసేడు. మిత్రులంతా అతన్ని అభినందించేరు.

డెమొక్రసీని జాగ్రత్తగా కాపాడుకొమ్మన్నారు. పక్కనే ఉన్న పిచ్చాసుపత్రిలో అన్ని జీవిత ప్రపంచాల ప్రతినిధులూ ఒక్కసారి గట్టిగా ఏడిచినట్టు నవ్విన నవ్వులు కూడా మిన్నుముట్టేయి. రాజా డెమొక్రసీ గుడ్డుని దాచమని కుక్కచేతి కిచ్చేడు. సత్తిరాజు మెస్సుకోసం తెచ్చిన గుడ్లలో కలిపి




* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును పాకా: రు. 3
స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/-
ఇంగ్లీషు నే వ్రాయండి.
DEVEE & Co (M-I) CALCUTTA-40.


RATNAM'SN-OIL

అంగపరిములు బలహీనత చెంది, చిన్నదనమే తిరిగి యథాప్రకారం అంగపూర్తి సౌఖ్య మనుభవించుటకు 80 సంll ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ 24 A. P.




త్వరితంగా నివారించ బడినది




ఎ. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
PPY-34-TEL

సోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ,
36, సైనప్ప నాయక్ వీధి, మద్రాసు-3.




ఆంధ్రప్రదేశ్ లో ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికింద్రాబాదు



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.




# మహారాజయోగం

పోకుండా వేరే 'షెల్ఫు'లో దాచిపెట్టేడు.

ఈరోజు 'షెల్ఫు'లో చూస్తే డెమొక్రసీ గుడ్డు లేదు. లబోదిబో మని గోలపెడుతూ వచ్చి రాజాతో చెప్పేడు. రాజా మండి పడ్డాడు.

"మెస్సులో గుడ్డు ఎలాపోయినట్టు? తక్కిన గుడ్లతో కలిపి ఉడకబెట్టావా!"

"దేవుడెరుగు లేదు. రామ రామ, అలా ఎందుకు ఉడకబెడతానండి, నాకు తెలీదూ దానిమీద పేరుకూడా ఉంది" అని ఎన్నో ఒట్లు పెట్టుకొన్నాడు.

ఆశ్చర్యంగా ఉంది! ఎలా పోయినట్టు? నాగులు గుడ్డు దొంగతనం చెయ్యలేదుకదా! నాగులు ఉదయం నుండీ కనిపించటంలేదు! ఏమైనట్టు?

రాత్రి ఎంత సంఘటన జరిగింది నా! గులు నెత్తిమీద నాగుపాము రత్నకిరీటం పెట్టిందే! రాజయోగం ఉందనుకున్నామే! ఇంత దొంగపని చేస్తాడా! లేకపోతే, ఉదయంనుండీ వీడెక్కడకు వెళ్లినట్టు?" అనుకున్నాడు రాజా.

"నాగులుమీద అనుమానంవచ్చింది. నాగులు పడుకొనే చాప చుట్ట వెతికేరు. అందులో ఏముంది? పట్టె చాప గుడ్డే!

"నాగులు దొంగ వెధవ. కోడిగుడ్డు వాడి పనే." నాగులుమీద కోపం వచ్చింది. "నాగుల్ని వెతకాలి. ఎక్కడున్నా పట్టుకోవాలి. గుడ్డు సంగతి తేల్చుకోవాలి" అని రాజా నాగులుకోసం వీధి వీధీ తిరిగేడు. రోజంతా వెతికేరు. కాళ్లు గుంట్లు పట్టేయి. నాగులుమాత్రం దొరకలేదు.

నాగులు లేకపోవడం అందరికీ చేతులు కాలినట్టనిపించింది. నాగులు నాగులని కలవరిస్తోన్నారు. నాగులు లేని లోటు ఫీలవుతోన్నారు.

శాస్త్రిని తీసుకొని రాజా రోజూ ఎక్కడో ఒక దగ్గర నాగులుకోసం వెతుకుతూనే వున్నాడు. కోడిపెట్ట రోజూ డెమొక్రసీ గుడ్లు పెడుతూనే వుంది.

మళ్ళీ ఒకనాడు భత్తిరాజా మూడు గుడ్లు కనిపించడం లేదంటూ చెప్పేడు. గుడ్లెలా పోతోన్నట్టు? నాగులు గుడ్డు దొంగతనం చెయ్యలేదా! ఏమిటీ మిష్టరీ! అర్థం కావడం లేదు!

మిత్రులమీదకు అనుమానం పోయింది. అందర్నీ గుడ్ల విషయం గట్టిగా అడిగేరు — ఎవరిదగ్గరా సరియైన సమాధానం దొరకలేదు.

భత్తిరాజుని వెళ్ళిపోయేముందు మెస్సు తాళం తన కిచ్చి వెళ్ళమన్నాడు. కోడిగుడ్లు పోవడం! అందులోనూ యీ డెమొక్రసీ గుడ్లే పోవడం! అర్థంలేదు. మెస్సుక్రోసం కొన్న గుడ్లు పోకూడదూ?

రాత్రి పదకొండుగంటలకు శాస్త్రి మెస్సు తాళం కావాలని రాజాని లేపేడు.

"ఎందుకూ?" రాజా కొట్టొచ్చినట్టడిగేడు.

"ఎందు కేవిట్రా గొంతు ఎండిపోతుంటేను. మంచినీళ్ళు కావాలి. తాళం తే" అన్నాడు శాస్త్రి.

"మంచి నీళ్ళు మన గదిలో వున్నాయ్ తాగవోయ్" అన్నాడు రాజా –

"పోరా! నా గదిలోనూ వున్నాయ్ బోసి నీళ్ళు, అవెందుకూ! నిమ్మకాయా పంచదారా కావాలి. తాళం తే. అయినా యీ మురిపెం ఏవిట్రా?" అని విసుక్కున్నాడు శాస్త్రి.

రాజాకి తప్పలేదు. తాళం శాస్త్రికిచ్చి తనుకూడా వెళ్లేడు. రాజా అవస్థ చూసి శాస్త్రి నవ్వుకున్నాడు.

యిద్దరూ మెస్సు తలుపులు తెరచి గుమ్మంలో అడుగు పెడుతూనే లైటు వేసేరు.

నాగుపాము గదిలో బల్లకోడుకి చుట్టుకొంటోంది. ఇద్దరూ ఒక డొక్కకడు పట్టుకొని, పెద్ద కేకవేసి ఒక్కదాటున వచ్చి వరండామీద పడ్డారు.

మిత్రులంతా హడావిడిగా లేచి కఱ్ఱలూ టార్చిలైట్లూ వెతికి తెచ్చేరు. మెల్లిగా వెళ్ళి వంటగదిలో టార్చిలైటు వేసి వెతికేరు. పాము 'షెల్ఫు' ఇరుకున దూరి కూర్చొంది. గుడ్లు ఫలహారం చేసిందేమో కదల్లేకపోతోంది.

"ఎలా వచ్చింది!"

"నీరు పోవడానికి కన్నం ఉంది కదూ; వసుంది! రోజూ డెమొక్రసీ గుడ్లు ఫోం చేస్తోంది. చూసారేవిటి! కొట్టండి!" అన్నాడు శాస్త్రి.

రాజా షెల్ఫుని ఒక్క తోపుతో తిరగవేసేడు. నాగుపాము వుండచుట్టుకొంది. కఱ్ఱతో బాదిచేడు. కఱ్ఱకు చుట్టుకొని విలవిల్లాడిపోయింది. గదినుంచి బయటకులాగి, అరవై టవేసుకొని, చుట్టూ చేరి చూసేరు. సందేహంలేదు. మల్లె నాగే! డెమొక్రసీగుడ్లు తిని తెల్లగా నిగారించిపోయింది. నాలుగ దడుగు లుంటుంది. చల్లని గాలికి మళ్ళా తోక కదిపింది. కొండారెడ్డి కఱ్ఱపుచ్చుకొని కసిదీరా బాదిచేడు.

చచ్చినపాము తోకపట్టుకొని గిరగిరా తిప్పి బలంకొద్దీ చెట్లమధ్యకు విసిరేడు.

మృతకేషువు చీకట్లో మాసిపోయింది.

అందరికీ నాగులు గుర్తుకొచ్చేడు. నాగులు తెత్తిన వజ్రకిరీటం పెట్టిన నాగుపాము, పాములు, వాటి విషం మంత్రాలు, తంత్రాలమీద చర్చలో నాటి రాత్రంతా గడచిపోయింది.

ఉదయం సత్తిరాజుకి పాము సంగతి తెలిసిపోయింది. "హా మ్మయ్య" అనుకొన్నాడు. కోడిగుడ్లలా పోతోన్న ది విశదం అయిపోయింది. నాగులు అతనిదృష్టిలో కూడా మెరిసేడు.

పదిగంటలకు కోళ్ళు అరుస్తోన్నాయని, సత్తిరాజు గుడ్లకోసం "జాపూ"లో చూసే వల్ల పెట్టపెట్టిన డెమొక్రసీగుడ్డు ముక్కుతో పొడుచుకొని తాగేస్తోంది! అందర్నీ పిలచి యీ వింత చూపించేడు; అందరూ ఎంతో మెచ్చుకొన్నారు. వల్లపెట్టమీద అందరికీ కోపం వచ్చింది. రాజాకి కోళ్ళమీద మనసు విరిగిపోయింది.

"తను పెట్టిన గుడ్డు తనే పొడుచుకొనే జాతిని శిక్షించాలి" అని అనుకున్నాడు.

"మన కేం కోళ్ళేవిటి! పట్టి దండుగ" అన్నాడు ముభావంగా వెంకటప్పయ్య.

"లాభంలేదు. రాత్రికి అన్నిటినీ చంపి పులావు చెయ్యి" అని రాజా సత్తిరాజుకి పురమాయించేడు.

"అది గదీ అలావుండాలి, యిప్పుడు చూడవోయ్ మనవాడి చదువు" అన్నాడు శాస్త్రి.

రాత్రి హాయిగా అంతా పులావు ఆరగించేరు! రాజాకు కోళ్ళు పోయాయన్న విచారంకంటే నాగులు కనిపించనందుకు దిగులెక్కువైంది. శాస్త్రి రాజా కలిసి దీక్షతో తీవ్రంగా వెతకడం ప్రారంభించేరు. ఎంత వెతికినా అంతుచిక్కడంలేదు. ఏమైపోయి నట్టు. హఠాత్తుగా, కారణం లేకుండా ఎందుకు వెళ్ళిపోయినట్టు? అందరితోనూ ఎంతో చనువుగా వుండి చెప్పకుండా వెళ్ళిపోయేడే! అసలు వీ డెందుకొచ్చినట్టు, ఎందుకు వెళ్ళినట్టు? ఏవిటీ నాగులు!

ఫోటో అయినా లేదే పేపర్లో వేయించి అంతు కనుక్కుందామంటే.

"వీడినుంచి చదువులుకూడా సాగడం లేదు, పట్టుదలతో యీరోజు నాగుల్ని పట్టి తేవాలి" అని యిద్దరూ సిటీబస్సెక్కి వెళ్లేరు. నాగులు! వీడికి తిండెవరు పెడుతోన్నట్టు? డబ్బు లెవరిస్తోన్నట్టు? ఏమో!

కర్ణుడూ కుంతీదేవీ జ్ఞాపకం వచ్చేరు. నాగుల్ని కన్న తలిదండ్రు లెవరు? ఎక్కడ పుట్టేడు? నాగుల్ని వివరంగా అడగలేదు, నాగులు చెప్పనూ లేదు.

వెళుతోంటే గోడమీద సెక్సీ మెంట్సు వాల్ పోస్టర్ కనిపించింది. మోసెస్ కథ చక్రంలా కళ్ళముందు తిరిగింది.

నాగుల్ని సినిమాల్లో చూసినట్టు అమాంతం ఏ కోటీశ్వరుడో పెంచుకొంటాడు. వెంటనే నాగులు కోటీశ్వరుడుగా మారిపోతాడు.

మెస్సులో తమవద్ద 'బోయ్'గా వుంటే గొప్పవాడరే చెప్పడు! అందుకే అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళిపోయేడు.

ఎక్కడో మహారాజులా వుండొచ్చు, రాజా పేదా కథలోలాగ ఎవరిపుత్రుడిగానో స్వీకరింపబడొచ్చు అని అనుకొన్నారు.

మళ్ళీ అంతలోనే వాళ్ళ అంతవు వాళ్ళకు తట్టింది, సంస్కారం అడ్డొచ్చింది; ఆనర్సు క్లాసులు, విశ్వవిద్యాలయం జ్ఞాపకంవచ్చేయి. పై వూహాసౌధాలకు నవ్వొచ్చింది. ఇద్దరూ నిరాశతో యిక నాగుల్ని వెతకడం మండుకని గృహోన్ముఖులైనారు.

అల్లంతదూరంనుంచే మెస్సుగుమ్మంవద్ద పోలీస్ వేన్ కనిపించింది.

మెస్సుముందు పోలీసులు!

పోలీసు వేన్?

ఏవిటిది!


ఎందుకొచ్చినట్టు?

పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ అక్కడకు చేరుకొన్నారు. వీళ్లను చూడగానే, "కుమారరాజా ఎవరు?" అని ఒక పోలీసు జవాన్ వీళ్ళవైపు చూసేడు.

రాజా "ఎందుకు?" "నే నే" అన్నట్టు ముఖం పెట్టేడు. "ఇనస్పెక్టర్ గారు మిమ్మల్ని ఎలా ఉంటే అలా వెంటబెట్టుకు రమ్మన్నారు. రండి వేన్లో కూర్చోండి" అని జవాబుకోసం ఎదురుచూడకుండా వెళ్ళి వేన్లో కూర్చొని ఇంజను స్టార్టు చేసేడు.

రాజా, శాస్త్రితో కలిసి తక్కిన మిత్రబృందం కూడా వేన్లో కూర్చొన్నారు. పోలీసులు అభ్యంతరం చెప్పలేదు.

(వ పేజీ చూడండి)




చిత్రకారుడు :— శ్రీ ఆర్. సుబ్బారావు (అనకాపల్లి)

# మహారాజ యోగం

(37-వ పేజీ తరువాయి)

బస్ విశాఖపట్నం నడిబొడ్డుమీదుగా వెళ్ళి హార్బరు రోడ్డు చేరుకొంది.

అక్కడ ట్రాఫిక్ అంతా ఆగిపోయింది.

ఇప్పుడు సిటీ బస్సు ముందుకు వెళ్ళటం లేదు, రోడ్డు సెంటర్లో-చలనం లేకుండా ఉండిపోయింది.

జనం చుట్టూ చేరిపోయేరు. పోలీసులు జనసమూహాన్ని కంట్రోల్ చేస్తూ మధ్య నిలుచున్నారు.

“చక్కలాటి పొట్టడు”

“నిక్కరు తొడుక్కున్న కుర్రాడు.”

“నూరేళ్లాయువు నిండిపోనాది.”

“కాళ్లూ, బస్సులా తోలటోడికి కష్టం తప్పు.”

“ఎలా పుట్టించేసినాడో”

“ అయ్యబ్బాయి ముఖం చూడు, ఎంత కళకళలాడతంది.”

“అరంతరం పాపు. అందుకే ఆ కళ పోవ లేదు” అని ఎవరికి తోచినట్టు వాళ్లు విచారిస్తున్నారు.

సిటీబస్సుకింద పడి నలిగిపోయిన నాగులు జేబులో చిన్న పాకెట్ పుస్తకం దొరికింది.

ఇనస్పెక్టర్ ఆ పుస్తకం రాజా చేతి కిచ్చేడు.

పుస్తకంమీద రాజా పేరు, మెస్సు అడ్రస్ ఉన్నాయి.

ఇనస్పెక్టర్ నాగుల్ని చూపుతూ “ఈ అబ్బాయి మీ కేమౌతాడు” అని అడుగుతున్నాడు.

అవును !

ఏమౌతాడు !!

రాజా పుస్తకం తెరచి చూసేడు. దాని నిండా గజిబిజిగా ఏవేవో అక్షరాలు; చేపలు, మాంసం, దుంపలు, కోళ్ళు, టమొటాలు, గుడ్లు, పాలవాడికి, సిగరెట్టు టిన్నులు, బంగాళా కిల్లీలు, మెస్సుకోసం కొన్న ప్రతివస్తువూ వివరంగా రాశాడు నాగులు.

చిట్టచివరి అట్టమీద మాత్రం “మహా యోగం” అని నాగులు స్వయంగా రాసుకొన్న అక్షరాలు స్పష్టంగా కనుపిస్తోన్నయ్— నాగులు తనంతట తానే మెస్సుకి రావడం; వచ్చిన నాలుగు రోజుల్లో, మెస్సుజీవితానికే గాక తమ జీవితాలను సయితం పూలపందిరలా అల్లుకుపోవడం, యింతలోనే— మళ్ళీ తనంతట తానే మెస్సు వదలిపెట్టి ఇలా పోవడం! ఏమిటిదీ? అర్థం కాలే దవరికీను.


నాగులుమీద నాగరాజు పడగవిప్పి గొడుగు పట్టిన, ఆనాటిదృశ్యం రాజా కనులముందు మెరిసింది.

“నాగులు మనమధ్యకు మెరుపులా వచ్చేడు మెరుపులాగే వెళ్ళిపోయేడు” అన్నాడు గాద్గదికంగా.”

పుస్తకం అందుకొంటూ మన మెస్సుకి వాడు రాకపోయినా బాగుండును. ఇప్పుడు మన జీవితం మెస్సుచేసి వెళ్ళిపోయేడు” అన్నాడు శాస్త్రి.

అవును;

జీవితమే ఒక మెస్సు !— ★




చిత్రకారుడు—శ్రీ ఎమ్. సోమశేఖర శర్మ (అనకాపల్లి )

# న్యూఢిల్లీ లేఖ

(11-వ పేజీ తరువాయి)

విస్తృతంగా కలిస్తున్నారు. ఇవి ఇతర భాషలవారికి లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే హిందీ మాట్లాడే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు తక్కిన రాష్ట్రాలు చెల్లించే పన్నుల రాబడి మీద తమ నిరుద్యోగం నిర్మూలించుకుంటున్నాయన్నమాట !! అటువంటప్పుడు తక్కిన రాష్ట్రాలలో హిందీ వ్యతిరేక భావాలు ఉండడంలో ఆశ్చర్యం ఏముంది?

ఈ హిందీ వ్యామోహం వల్ల ఫలితం ఏమిటి? ఈ విధానం ఎందుకు దారితీసుంది? తక్కిన రాష్ట్రాలన్నీ తమ ప్రాంతీయభాషను అధికారభాషగా చేసుకున్నారు.

అచిరకాలంలో కేంద్రంలో జరిగే అఖిల భారత సమావేశాలన్నీ ఐక్యరాజ్యసమితి సమావేశాలుగా తయారుకానున్నాయి. ఎవరి ప్రాంతీయభాష వారు మాట్లాడగా, దుబాసీలు కూడా అవసరమౌతారు. ఇంగ్లీషును రద్దుచేయడంద్వారా భారత ప్రభుత్వం ఇక ఒక అనువాదకుల పటాలాన్ని తయారు చేయవలసిఉంది. తర్జుమాల తర్జనభర్జనతో సరిపోతుంది ప్రభుత్వానికి. చతుర్థ పంచవర్ష ప్రణాళికకు ఇక వేరే పథకాలు అనవసరం. హిందీవల్ల అనేకులకు పని దొరుకుతుంది.

* * *

ఆర్థికమైన పొదుపు పద్ధతుల కన్న ఆదర్శవాదానికి అధికప్రాధాన్యం ఇవ్వడం మనకు ఆచారమైపోయింది. ఇది ప్రభుత్వోద్యోగులు ధరించే యూనిఫారమ్ దుస్తులను తిలకిస్తే తెలుస్తుంది. రెట్టింపు ధరలు, తగిన మన్నిక, ముడతలుపడి వుండడం ఖాదీ లక్షణాలు. అయినా మిల్లుగుడ్డలు పనికిరావనీ ప్రభుత్వోద్యోగులు ఖాదీయే ధరించాలనీ నిబంధనలు వచ్చాయి. ఎయిర్ కండిషన్డ్ పెట్టెలలో ప్రయాణించేవారికి ఖాదీ దుప్పట్లు ఉపయోగించాలని మరో నిబంధన. టూరిస్టు జట్టుల ప్రయాణాల రద్దీ పెంచడానికి మరో యాత్రికాల సరికొత్త ఎయిర్ కండిషన్ కారులు దిగుమతి అవుతున్నాయి. 1959 లో యాభై కార్లు అలాగే దిగుమతి అయాయి. మరికొన్ని అమెరికన్ కారులు గవర్నర్లుగా ఉన్న కాంగ్రెసువారికోసం రప్పింపబడుతున్నాయి.

* * *

ఆరువేల అయిదువందలకు ‘జనతా కార్లు’ ను మార్కెట్లో విక్రయించే వీలు ఎంతవరకు వుందో పరిశీలించడానికి ఒక విదేశీయుడు కూడా ఉండే త్రిసభ్య సాంకేతిక సంఘం ఒకటి ఏర్పాటు కాగలదని తెలుస్తున్నది. అది వీలు అయ్యేపక్షంలో ఈ తయారీకి కావలసిన 10 కోట్లు ఎలా రాబట్టాలో కూడా ఈ సంఘం సూచిస్తుంది. దీనివల్ల 5 కోట్లు విదేశీ మారకంలో ఖర్చు కాకుండా మిగులుతాయని కూడా అంచనా. ★